అధ్యాయం – 15

## జీవిత బీమా పాలసీ చెల్లింపులు

బీమా ఒప్పందంలో సంస్థ తను నిర్వర్తించ వలసిన బాధ్యత క్లెయిమ్ ల పరిష్కారం. సంస్థ తనకు తాను సంతృప్తి చెందిన తరువాత క్లెయిమ్ లను చెల్లిస్తుంది. కొన్ని పాలసీలలో క్లెయిమ్ చెల్లింపు తరువాత ఒప్పందం రద్దు అవుతుంది, మరికొన్నింటిలో ఒప్పందం కొనసాగుతుంది. క్లెయిమ్ లు రెండు రకాలు: 1) పాలసీదారుడు జీవించి ఉన్నప్పుడు చెల్లించే సర్వైవల్ క్లెయిమ్, 2) మరణానంతర క్లెయిమ్.

సర్వైవల్ క్లెయిమ్స్: 1) పాలసీ మెచ్యూరిటీ (Maturity Claim), 2) మనీ బ్యాక్ పాలసీలలో కాలానుగునంగా చెల్లించ వలసిన వాయిదాలు (Survival Benefits), 3) రైడర్ ప్రయోజనంగా పాలసీలో కల్పించిన తీవ్ర అస్వస్థత రక్షణ (Disability Benefit), 4) పాలసీదారు లేదా అస్సైనీ ద్వారా పాలసీ సరెండర్.
పాలసీకి అదనపు ప్రయోజనాన్ని రైడర్స్: Double Accident Benefit, Critical illness Rider, Term Rider, Waiver of Premium.

డెత్ క్లెయిమ్స్ రెండు రకాలు: 1) శీఘ్ర మరణ క్లెయిమ్ (Early Death Claim), 2) మూడేళ్ళ కన్నా ఎక్కువ కాలం తరువాత వచ్చే డెత్ క్లెయిమ్స్. నామినీ లేదా అస్సైనీ లేదా చట్టబద్ధ వారసుడు బీమా సంస్థకు సమాచారం అందించాలి. సహజ మరణం సందర్భంలో ఒరిజినల్ డెత్ సర్టిఫికేట్, ఒరిజినల్ పాలసీ బాండ్ సమర్పించాలి. యాక్సిడెంట్ మరణం సందర్భంలో అదనంగా F.I.R., Inquest Report, Post-mortem Report, Final Report సమర్పించాలి.

డెత్ క్లెయిమ్ ల తిరస్కరణ: పాలసీ తీసుకునే సమయంలో పాలసీదారుడు ఏదైనా అసత్య సమాచారం ఇచ్చారని గానీ, నిజం వెల్లడించలేదని గానీ బీమా సంస్థ గుర్తిస్తే “ఒప్పందం” చెల్లుబాటుకాదు కనుక బీమదారుని వారసులు అన్ని ప్రయోజనాలను కోల్పోవాల్సి ఉంటుంది.

సెక్షన్ 45: వివాద రహిత నియమం (Principle of Indisputability): పాలసీ అమలులోకి వచ్చిన 2 సం.ల తరువాత పాలసీదారుడు ఏదైనా తప్పుడు సమాచారం ఇచ్చారని గానీ, నిజం వెల్లడించలేదని గానీ బీమా సంస్థ ప్రశ్నించడం గానీ, పాలసీ చెల్లదని ప్రకటించడం గానీ సరికాదు. పాలసీదారుడు ఉద్దేశపూర్వకంగా తప్పు చేసారని నిరూపించే సాక్ష్యాలను బీమా సంస్థ చూపించాల్సి ఉంటుంది.

మరణించాడని భావించడం (Presumption of Death): కనిపించకుండా పోయిన వ్యక్తుల కేసులలో 7 సం.ల వరకు ఆయన గురించిన ఆచూకీ తెలియకపోతే, ఆయన చనిపోయి ఉంటారని భావించేందుకు భారత సాక్షాధారాల చట్టం వీలు కల్పిస్తుంది.

IRDA చట్టం (పాలసీదారుల ప్రయోజనాల సంరక్షణ), 2002, నియంత్రణ 8 ప్రకారం క్లెయిమ్ చెల్లింపుకు అవసరమయ్యే పత్రాలను ఒక్కొక్కటిగా కాకుండా పూర్తిగా 15 రోజులలోపు తీసుకోవాలి. క్లెయిమ్ పత్రాలు స్వీకరించిన తరువాత 30 రోజులలోపు బీమా సంస్థ క్లెయిమ్ చెల్లించాలి. లేదా తగిన కారణాలను చూపి వివరణలను కోరాలి. ఏ రకంగానూ క్లెయిమ్ ను దాఖలు చేసినప్పటి నుండి 6 నెలలు దాటరాదు.

IRDA చట్టంలోని 47వ సెక్షన్ ప్రకారం, చెల్లింపు కోసం క్లెయిమ్ సిద్ధమై, క్లెయిమ్ అందుకోవాల్సిన వ్యక్తి సక్రమమైన గుర్తింపు లేకుండా ఉంటే, సంస్థ ఆ క్లెయిమ్ ను తన వద్దనే ఉంచుకుని Savings Bank Account Interest ఇవ్వాలి (అన్ని పత్రాలు సమర్పించిన 30 రోజుల నుండి).

అలా కాకుండా క్లెయిమ్ చెల్లింపులో బీమా సంస్థ తరుపున జాప్యం జరిగితే, ఆర్థిక సంవత్సర ప్రారంభంలో ఉన్న బ్యాంకు వడ్డీ రేటు కన్నా 2% ఎక్కువ వడ్డీతో (అపరాధ రుసుం) క్లెయిమ్ చెల్లించాల్సి ఉంటుంది.

01. క్లెయిమ్ భావనను కింది ప్రకటనలో ఏ ప్రకటన సరైనదో చెప్పండి ? బాగా ఖచ్చితమైన సమాధానాన్ని ఎంచుకోండి.
    - A) ఓ క్లెయిమ్ అనేది ఒప్పందంలో పేర్కొన్న వాగ్దానం నుంచి బీమా సంస్థ నెరవేర్చాల్సిన అభ్యర్థన
    - B) ఓ క్లెయిమ్ అనేది ఒప్పందంలో పేర్కొన్న వాగ్దానం నుంచి బీమా సంస్థ నెరవేర్చాల్సిన డిమాండ్
    - C) ఓ క్లెయిమ్ అనేది ఒప్పందంలో పేర్కొన్న కట్టుబాటును బీమా సంస్థ నెరవేర్చాల్సిన డిమాండ్
    - D) ఓ క్లెయిమ్ అనేది ఒప్పందంలో పేర్కొన్న కట్టుబాటును నుంచి బీమా సంస్థ నెరవేర్చాల్సిన అభ్యర్థన B

02. పాలసీల జాబితా కింద ఇవ్వబడింది. ఏ రకమైన పాలసీ కింద క్లెయిమ్ చెల్లింపును కాలక్రమానుగుణమైన రూపంలో జరుపుతారు ?
    - A) మనీ-బ్యాక్ పాలసీ
    - B) యూనిట్ లింక్డ్ ఇన్సురెన్స్ పాలసీ
    - C) రిటర్న్ అఫ్ ప్రీమియం పాలసీ
    - D) టర్మ్ బీమా పాలసీ A

03. మహేష్ తీవ్ర అస్వస్థత రైడర్ తో కూడిన ఒక జీవిత బీమా పాలసీని కొన్నారు. ఆయన కరణ్ పేరుకు పాలసీని పూర్తిగా అసైన్ చేసారు. మహేష్ కు గుండె పోటు వచ్చింది. తీవ్ర అస్వస్థత రైడర్ కింద రూ.50వేలు ఉన్నాయి. ఈ విషయంలో చెల్లింపు ఎవరికి జరపాలి ?
    - A) మహేష్
    - B) కరణ్
    - C) మహేష్, కరణ్ లకు సమానంగా చెల్లింపు జరపాలి
    - D) వారిద్దరికీ కాదు. ఎందుకంటే మహేష్ కు గుండెపోటు వచ్చింది, కానీ పాలసీ కరణ్ పేరుకు చేయబడింది B

04. ప్రవీణ్ కారు ప్రమాదంలో చనిపోయారు. మరణానంతర క్లెయిమ్ కోసం లబ్దిదారు దస్తావేజులను సమర్పించాలి. కింది దస్తావేజులలో సహజ మరణంతో పోల్చితే ప్రమాద మరణం విషయంలో సమర్పించాల్సిన అదనపు దస్తావేజులు ఏవో చెప్పండి ?

A) ఖననం లేదా దహన ధృవపత్రం

B) చికిత్స చేసిన వైద్యుడు జారీ చేసిన ధృవపత్రం

C) కంపెనీ యజమాని ఇచ్చిన ధృవపత్రం

D) పోలీసు విచారణ నివేదిక(F.I.R), ఇంక్వేస్ట్ రిపోర్ట్, పోస్ట్-మార్టం రిపోర్ట్, ఫైనల్ రిపోర్ట్ D

05. క్రింది వాటిలో ఏ మరణానంత క్లెయిమ్ ను త్వరిత మరణానంతర క్లెయిమ్ (Early Claim) గా పరిగణిస్తారు ?

A) బీమా చేసిన వ్యక్తి పాలసీ అమల్లో ఉన్న మూడేళ్ల లోపు

B) బీమా చేసిన వ్యక్తి పాలసీ అమల్లో ఉన్న ఐదేళ్ళ లోపు

C) బీమా చేసిన వ్యక్తి పాలసీ అమల్లో ఉన్న ఏడేళ్ళ లోపు

D) బీమా చేసిన వ్యక్తి పాలసీ అమల్లో ఉన్న పదేళ్ళ లోపు A

06. సర్వైవల్ క్లెయిమ్ లను ప్రేరేపించే కొన్ని సంఘటనలు కింద ఇవ్వబడ్డాయి. క్రింది ప్రకటనల్లో ఏది సరి అయినది కాదో గుర్తించండి ?

A) టర్మ్ బీమా పాలసీ మెచ్యూరిటీ సందర్భంగా చెల్లించే క్లెయిమ్

B) మనీ బ్యాక్ పాలసీ కింద మైలురాయిని చేరుకున్నప్పుడు చెల్లించగల వాయిదా

C) రైడర్ ప్రయోజనంగా పాలసీ కింద రక్షణ కల్పించాల్సిన తీవ్ర అస్వస్థత కోసం చెల్లించే క్లెయిమ్

D) పాలసీదారుడి ఎండోమెంట్ పాలసీ సరెండర్ చేసినప్పుడు చెల్లించే సరెండర్ విలువ A

07. మైలురాయిని చేరుకున్నప్పుడు మనీ బ్యాక్ పాలసీ కింద చేసిన చెల్లింపును ఏ రకమైన క్లెయిమ్ కింద వర్గీకరిస్తారు ?

A) మరణానంతర క్లెయిమ్

B) మెచ్యూరిటీ క్లెయిమ్

C) కాల వ్యవధి సర్వైవల్ క్లెయిమ్

D) సరెండర్ క్లెయిమ్ C

08. శంకర్ పదేళ్ళ యూనిట్ లింక్డ్ ఇన్సురెన్స్ పాలసీని కొన్నారు. మెచ్యూరిటికి ముందే ఆయన చనిపోతే, కింది వాటిలో ఏ రకమైన పాలసీ చెల్లించ బడుతుంది ?

A) హామీ ఇచ్చిన సొమ్ము (Sum Assured) లేదా ఫండ్ విలువలో తక్కువ

B) హామీ ఇచ్చిన సొమ్ము లేదా ఫండ్ విలువలో ఏది ఎక్కువ అయితే అది

C) బ్యాంకు పొదుపు డిపాజిట్ తో పోల్చితే 2% అధిక వడ్డీతో చెల్లించిన ప్రీమియంలో తిరిగి ఇవ్వబడుతాయి

D) సరెండర్ విలువ B

09. క్లెయిమ్ వర్గీకరణ ఆధారంగా (త్వరితం లేదా ఆలస్యం) క్రింది వాటిలో భిన్నంగా ఉన్నదేదో చెప్పండి ?

A) టర్మ్ బీమా కొన్న ఆరు నెలల తరువాత రమ్య చనిపోయారు

B) టర్మ్ బీమా కొన్న ఏడాదిన్నర తరువాత మనోజ్ చనిపోయారు

C) టర్మ్ బీమా కొన్న రెండున్నర ఏళ్ల తరువాత మనోజ్ చనిపోయారు

D) టర్మ్ బీమా కొన్న ఐదున్నర ఏళ్ళ తరువాత ప్రవీణ్ చనిపోయారు D

10. బీమా చేసిన వ్యక్తి మరణం సందర్భంగా లబ్దిదారులందరూ సాధారణ మరణాంతర క్లెయిమ్ కోసం సమర్పించాల్సిన దస్తావేజుల జాబితా కింద ఇవ్వబడింది. ప్రమాదంలో మరణించే పరిస్థితుల్లో అదనంగా సమర్పించాల్సిన వాటిలో కింద ఉన్న వాటిలో ఏది వేరుగా ఉంటుంది ?

A) విచారణ నివేదిక (ఇంక్వేస్ట్ రిపోర్ట్ లేదా శవ పంచానామ)

B) క్లెయిమ్ పత్రం

C) దహనం లేదా ఖనన ధృవపత్రం

D) హాస్పిటల్ ధృవపత్రం A

11. ఐ.ఆర్.డి.ఏ. (పాలసీదారుల ప్రయోజనాల రక్షణ) నియంత్రణలు, 2002, ప్రకారం, ఓ జీవిత బీమా పాలసీ కింద చేసే క్లెయిమ్ సంబంధిత పత్రాలు, అవసరమైన వివరణలను స్వీకరించిన ____ రోజుల్లోపు చెల్లించాలి లేదా వివాదాస్పదమైనదిగా ప్రకటించాలి.

A) 7 రోజులు

B) 15 రోజులు

C) 30 రోజులు

D) 45 రోజులు C


-M.Chandrasekhar, Development Officer, LIC of India, GIDDALUR, Mobile: 98664 97149